

# తూర్పుగోదావరి కాకినాడ. కోనసీమ.

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## నర్సరీలు అభివృద్ధికి మా సహకారం నాబార్డ్ సి జి యమ్ ఎం.ఆర్ గోపాల్



కడియం, నవంబర్ 21(ప్రభాతవార్త) : నిత్యం లక్షలాది మొక్కలకు ఊపిరి పోస్తూ దేశంలోనే పేరు గాంచిన కడియం నర్సరీలు టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చెందాలని అందుకు మా పూర్తి సహకారం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాబార్డ్ సీ.జీ.ఎం ఎం.ఆర్.గోపాల్ పేర్కొన్నారు..సోమవారం ఆయన నేతృత్వంలో నాబార్డ్ అధికారుల బృందం కడియం నర్సరీలను సందర్శించింది. తొలుత కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ రైతుల సంఘం కార్యాలయానికి విచ్చేసిన నాబార్డు సీ .జీ.ఎం గోపాల్ బృందానికి అసోసియేషన్ ఘనంగా స్వాగతం పలికింది. ఆంధ్రప్రదేశ్ నాబార్డ్ సి జి యమ్ యం ఆర్ గోపాల్ కి నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లా సత్యనారాయణ మొక్కను ఇచ్చి ఘన స్వాగతం పలికారు ,అనంతరం కడియం నర్సరీ ల విశిష్టత గురించి నాబార్డ్ టిమ్ కు వివరించారు. అలాగే అసోసియేషన్ పాలక వర్గ సభ్యులు సింగంశెట్టి శ్రీను మాట్లాడుతూ కడియం నర్సరీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. కడియం నర్సరీల అభివృద్ధి కి నాబార్డ్ వారి సహాయ సహకారాలను అన్ని విధాలా అందించాలని కోరారు. సి జి యమ్ గోపాల్ మాట్లాడుతూ,ఇక్కడ కడియం మండలంలో ఉన్న నర్సరీలు ప్రపంచ వ్యాప్తంగా పేరొందాయన్నారు. ఎంతో ప్రాముఖ్యత ను పొందిన కడియం నర్సరీలను టూరిజం గా డెవలప్ చేసి పర్యాటకులకు సేద తీరే విదంగా చేస్తే మరింత మందికి ఉపాధి కలగడంతో పాటు ప్రపంచ టూరిజం స్పాట్ గా పేరొందడం లో ఎలాంటి సందేహం లేదని గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ నాబార్డు జి యమ్ లు బి. ఉదయ భాస్కర్ , ఎం.ఎస్. మూర్తి ,డి జి యమ్ పి . జయకన్నన్ నాబార్డ్ ప్రతినిధులు, ఆకుల విజయ్ ,కడియపులంక నెహ్రూ సహకార బ్యాంక్ చైర్మెన్ తిరుమలశెట్టి శ్రీను , వేమగిరి సహకార బ్యాంక్ చైర్మెన్ వెలుగుబంటి అచ్యుతరామ్, పల్ల సుబ్రమణ్యం,మార్గాని సత్యనారాయణ ,అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బొర్సు సుబ్బారాయుడు ,చెక్కపల్లి పోలారాజు ,ఆకుల గోపాలకృష్ణ ,సుంకర గోవిందు ,సింగంశెట్టి శ్రీను,తాళం నరేష్ మరియు డీసీసీ బ్యాంక్ అధికారులు ,నర్సరీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడి ఎస్సై ఔదార్యం



పెదపూడి, నవంబర్ 21, ప్రభాతవార్త: విద్యుతగాదానికి గురైె మూడు సంవత్సరాల బాలుడు తన కాళ్లు పోగొట్టుకున్నాడు. అయితే ఈ బాలుడికి పెదపూడి ఎస్సై పాటి వాసు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ తన ఔదార్యాన్ని చాటారు. తాళ్లపూడి మండలం పైడి మెట్టకు చెందిన జొన్నకూటి దర్శిత్ ఈనెల 12వ తేదీన ఉదయం తన తల్లితో పాటు మేడ పైకి వెళ్ళాడు. తల్లి బట్టలు ఆరబెట్టుకునే పనిలో ఉండగా బాలుడు దర్శిత్ ఆడుకుంటూ మేడపై ఉన్న 33 కె.వి విద్యుత్తు వైరు సమీపంలోనికి వెళ్లాడు. ఒక్కసారిగా విద్యుత్ఘా దానికి గురయ్యాడు. హుటాహుటిన తల్లిదండ్రులు బాలుడిని ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. చికిత్స చేసి తదుపరి కాళ్లకు ఇన్ఫెక్షన్ రావడంతో దర్శిత్ రెండు కాళ్లు మోకాళ్ళ కింది భాగం వరకు తొలగించారు. ఈ విషయం తెలిసి పెదపూడి ఎస్సై పి. వాసు చలించిపోయారు. మానవతా దృక్పథంతో బాలుడు దర్శిత్ కాళ్ళకి ప్లాస్టిక్ సర్జరీ నిమిత్తం వైద్య ఖర్చుల కింద రూ పదివేల రూపాయలు ఎస్సై బాలుడి తల్లిదండ్రులకు ఆ నగదును అందజేశారు.

## సత్యదేవుని సన్నిధిలో మాజీమంత్రి కన్నబాబు దంపతులు



అన్నవరం నవంబర్ 21 (ప్రభాతవార్త), : అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతం, దర్శనార్థం మాజీ మంత్రి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే మాజీమంత్రి కురసాల కన్నబాబు కుటుంబ సమేతంగా శ్రీ సత్య దేవుని సన్నిధికి సోమవారం వచ్చారు. ఆయనకు దేవస్థానం ఈవో సత్యనారాయణమూర్తి, పి ఆర్ ఓ కె కొండలరావు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం శ్రీ స్వామివారి వ్రతమాచరించి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీమంత్రి కన్నబాబు దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈవో సత్యనారాయణమూర్తి శ్రీ స్వామివారి శేష వస్త్రం, శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు, స్థానిక అడిషనల్ అజయ్ బాబు, ఆర్ఐ భాస్కర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## శివనామస్మరణతో మారుమోగిన గుర్రప్పాలెం శివాలయం



జగ్గంపేట నవంబర్ 21 ప్రభాతవార్త : కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయాల్లో తెల్లవారుజాము నుండి భక్తులతో కిక్కిరిసిపోయాయి శివనామస్మరణతో మారుమ్రోగాయి భక్తులు హర హర శివ శివ అంటూ శబ్దనాధాలతో స్వామివారిని దర్శించుకున్నారు చిన్నపిల్లలు పెద్దవారు అనే తేడా లేకుండా అందరూ కూడా శివాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ వారి మనసులోని కోరికలు తీరాలని ఆ పరమేశ్వరున్ని మొక్కుకున్నారు గత ఎనిమిది సంవత్సరాలుగా గుర్రప్పాలెం శివాలయంలో శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో ప్రతి సంవత్సరం లాగే కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చాలా భక్తిశ్రద్ధలతో ఎంతో భారీ ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ప్రెసిడెంట్ గా ఒకరిని ఎంచుకొని మిగిలిన కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు ఈఅన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు వారికి తోచిన వివిధ రూపాలలో స్వామివారికి సహాయ సహకారాలు అందిస్తారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నక్క శ్రీను, వైసీపీ నాయకులు చీపురుపల్లి లక్ష్మీ ఆలయ ధర్మకర్త పి.వి.సత్యనారాయణ, ప్రెసిడెంట్ అబిరెడ్డి సూరిబాబు, ట్రెజరీ పోలం సత్యనారాయణ, కమిటీ సభ్యులు పడాల వీర వెంకట సత్యనారాయణ పడాల ధర్మరాజు, అబ్బిరెడ్డి వీరబాబు ,అడ్డాల సుబ్బారావు, కురం దాసు భద్రరావు, పడాల ఈశ్వరరావు, కురందాసు చిన్నప్పలరాజు, చీపురుపల్లి రాఘవ, చీపురుపల్లి సత్యనారాయణ,బాదం వెంకటకృష్ణ, మరియు యేలేటి నాని, భజన కమిటీ గోమాత కమిటీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్న ప్రతిపక్షాలు - ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి



రావులపాలెం, నవంబరు 21 (ప్రభాతవార్త) : ప్రభుత్వం పై విమర్శలు చేయడమే ప్రతిపక్షపార్టీలు పనిగా పెట్టుకున్నాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం వెదిరేశ్వరం గ్రామంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.17.5 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ ను ప్రారంభించారు. అలాగే రూ.3 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. డా.బిఆర్ అంబేద్కర్ షెల్టర్ నిర్మాణం కోసం మంజూరైన రూ.1.62 లక్షలు, రజక కమ్యూనిటీ హాల్ నిమిత్తం మంజూరైన రూ.1.63 లక్షలు, పితాని వారి పాలెంలో బీసి కమ్యూనిటీ హాల్ నిమిత్తం మంజూరైన రూ.1.31 లక్షల నిధులను ఆయా సంఘ సభ్యులకు అందజేసారు. గ్రామంలో నూతనంగా మంజూరైన 193 రేషన్ కార్డులు, వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా 109 మందికి పట్టాలు లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వెదిరేశ్వరం గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందజేస్తున్నామన్నారు. అలాగే గ్రామస్థులు ఎన్నో ఏళ్లుగా అడుగుతున్న డ్రైనేజీ పనులను రూ.60 లక్షలతో పూర్తి చేసామని చెప్పారు. నియోజకవర్గంలో మొట్ట మొదటి సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాలను పూర్తి చేసి ప్రారంభించామన్నారు. గ్రామంలో హైస్కూల్ ప్రాంగణానికి ప్రహరీ, 8 అదనపు తరగతి గదులను నిర్మించామన్నారు.గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా రూ.2 కోట్ల 4 లక్షల 50 వేలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి ఇంటింటికీ మంచినీరు అందించే పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేస్తున్నా ప్రతిపక్షాలకు కనపడడం లేదని, పనిలేని వాళ్ళు ఏదో చేసినట్టు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. నిత్యం ఏదో ఒక అబద్ధపు ప్రచారం, అసత్య ఆరోపణలు చేయడం తప్ప వేరే ఏ పని ఉండడం లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీపీ కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి, డిసిఎంఎస్ ఛైర్మన్ సాకా మణికుమారి, సర్పంచ్ బొక్కా కారుణాకరం, వాడపల్లి దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, వైస్ ఎంపీపీలు గన్నవరపు వెంకటరావు, బొక్కా ప్రసాద్, సర్పంచులు దొమ్మేటి అర్జునరావు, సబ్బితి మోహనరావు, అంబటి సుబ్బలక్ష్మి, ఎంపీటీసీలు వీర్రాజు, కోట విజయకుమారి, ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ రాంబాబు, గ్రామ ఉప సర్పంచ్ అల్లం అచ్చియమ్మ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, మాజీ సర్పంచ్ కాశీ నాగేశ్వరరావు, దంగేటి మాణిక్యాలరావు, మట్ట బాబ్జి, వై.యస్.ఆర్.సి.పి గ్రామ పార్టీ అధ్యక్షుడు మణికంఠ వర్మ, వై.యస్.ఆర్.సి.పి.నాయకులు గణపతి రాజు, సబ్బెళ్ళ రామకృష్ణారెడ్డి, గొలుగూరి రామిరెడ్డి, బొక్కా రాంబాబు, ఎంపీడీవో జి.రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ వి.వి.వి.సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి నిమ్మకాయల సాయిరాం, విద్యుత్ శాఖ, డీఈ వై.డేవిడ్, ఏఈ సుధాకర్, ఆర్ఐ రవి, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జడ్పీటీసీ శ్రీనివాస్



అయినవిల్లి, నవంబర్21 ( ప్రభాత వార్త ) : ఉచిత వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్ తెలిపారు.మండలంలోని కె జగన్నాధపురం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ మేడిశెట్టి ఉషారాణి శ్రీనివాస్ ఆద్వర్యంలో అమలాపురం సాయి సంజీవిని ఆసుపత్రి , రాజమండ్రి శ్రీరామ ఐకేర్ రెటినా ఆసుపత్రి వారి సౌజన్యంతో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర , దంత వైద్య శిబిరాన్ని జడ్పీటీసీ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని మన పెద్దలు కంటి ప్రాముఖ్యతను చెప్పకనే చెప్పారని అటువంటి నేత్రాలను జాగ్రత్తగా పరిరక్షించుకోవాలన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు సరైన చికిత్సలు చేయించుకోవాలన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల అందుబాటులో ఉన్నారని, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150మందికి ప్రముఖ వైద్య కంటి , దంత వైద్యులు కంటి , దంత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ జలగం హేమలత వీర్రాజు, సొసైటీ చైర్మన్ కుడుపూడి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి గంగుమళ్ళ కాశి అన్నపూర్ణ శ్రీనివాస్ , స్థానిక వార్డు మెంబర్స్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ, ఉపకులాల కార్తీక వనసమారాధన



అమలాపురం రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త : అమలాపురం రూరల్ మండలం నడిపుడి గ్రామంలో ఉన్న బాబు జగ్జీవన్ రావ్ భవన్ ప్రాంగణంలో కోనసీమ మాదిగ మరియు మాదిగ ఉపకులాల కార్తీక వన సమారాధన ఆత్మీయ సమావేశం సోమవారం జరిగింది. ఈ సభ సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాదిగ నాయకులు గంపల సత్యప్రసాద్ మాదిగ ప్రారంభించగా, సభా అధ్యక్షుడు చుట్టుగుల్ల నీలకం మాదిగ కార్యక్రమాన్ని నడిపించారు. ఈ కోనసీమ మాదిగ కార్తీక వన సమారాధనకు ముఖ్య ఆహ్వానితులుగా కుడిపుడి సూర్యనారాయణ, కల్వకులను తాతాజీ, గంధం పల్లంరాజు, మోకా వెంకట సుబ్బారావు , మంతెన రవిరాజు, కొమ్మల కొండలరావు , నవ్వుంద్రు సంజీవరావు , దూరి రాజేష్ మాదిగ , ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి 3000 మంది మాదిగలు ఈ వన సమారాధన హాజరై భవిష్యత్తులో తమ సామాజిక వర్గం యొక్క ముఖ్య ప్రయోజనాలు, ఏవిధంగా యువతను అభివృద్ధి వైపు ప్రయాణించేలా చెయ్యాలి , విద్యా, ఉద్యోగాలలో యువతను నిరుద్యోగులను ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహకులుగా అకుమర్తీ ఆశీర్వాదం, కొల్లి సూర్యారావు, యార్లగడ్డ రవీంద్ర, సవారపు అబ్రహం, మల్లవరపు సత్తిబాబు, అకుమర్తి శ్రీను, సత్తలా ప్రసాద్, మడికి శ్రీరాములు, తెన్నేటి రాజబాబు, చుట్టుగుళ్ళ జ్యోతి సత్యబాబు పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో వనసమారాధనకు హాజరైన ఎమ్మెల్యే గొల్లపల్లి



యానాం నవంబర్ 21,ప్రభాత వార్త: కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం సుంకరపాలెం బైపాస్ జంక్షన్లో ఉన్న శ్రీలక్ష్మి వరసిద్ధి వినాయక వర్తక సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యానం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వర్తక సంఘం ప్రెసిడెంట్ మరియు సభ్యులు నామ గోపాలకృష్ణ ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సుంకర పాలెం సర్పంచ్ టిళ్లపుడి నాగేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు మొపురి నాయుడు, నల్లా వెంకన్న,చింతా వెంకట్, ఎస్ ఆర్ ఏం టి మూర్తి,పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు,హాజరవగా వర్తక సంఘం సభ్యులు పితాని శ్రీను,కుమార్,బాబీ,శ్రీకాంత్,చిట్టి నాయుడు,పుగాకు వాసు,రాము,చింతపల్లి శ్రీను,నాని,సుబ్రహ్మణ్యం. మాణిక్యం మరియు భారీగా వర్తకులు పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వమే ఘటనలకుకారణం



కోరుకొండ నవంబర్ 21 (ప్రభాతవార్త) కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి స్వయంభు దేవాలయం కొండపైపదేపదే చోరీలు జరుగుతున్న ఘటనలకు దేవాదాయ శాఖ అలసత్వమే వీటికి కారణంగాకనబడుతున్నాయని తెలుగుదేశం పార్టీ బిసినేత బర్ల బాబురావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరంన్నర క్రితం ఇదేవిధంగా కొండపై డిబ్బీలను పగులగొట్టి చోరీ సంఘటన జరిగిన తర్వాత సీసీ కెమెరాలు అమర్చారని, మళ్లీ చోరీ జరిగే సమయంలో సీసీ కెమెరాలు ఉన్నా పనిచేయని దుస్థితిలో ఉన్నాయని దీనిని బట్టి అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. గతంలో దొంగతనం చేసిన వారిని ఇప్పటివరకు పట్టుకోకుండా ఉన్నందున ఇటువంటి చోరీలకు పాల్పడే వారికి భయం లేకుండా ఉ ందని ఆలయాన్ని నిత్యం పర్యవేక్షించే అధికారులు ఎవరూ ఆలయంపై దృష్టి పెట్టకుండా సొంత ప్రయోజనాలకు వెళుతూ ఉండడం మూలంగా ఇలాంటి ఘటనలకు నిలయంగా మారిందన్నారు. అలాగే భక్తుల నుండి వచ్చే ఆదాయంపై తప్పా భక్తులకు కల్పించే సౌకర్యాల పైన, ఆలయ అభివృద్ధి పైన అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ దేవాదాయ శాఖ అధికారులు ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు. దీనిపై కోరుకొండసర్కిల్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావుని వివరణ కోరగా స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపై ఉన్న చిన్న డిబ్బీలు రెండు పెద్ద డిబ్బీలు రెండింటినీ ఆదివారం రాత్రిగుర్తు తెలియని దుండగులు డిబ్బీలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారని వారిని పట్టుకునేందుకు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్స్,రప్పించి పరిశీలించమన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అలాగే మండలంలో ఉన్న అన్ని దేవాలయాల్లో సీసీ కెమెరాలుపనిచేస్తున్నాయా లేదా అనే కోణంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు.

## అర్బికే ల ద్వారా ధాన్యాన్ని ఎగుమతి సిద్ధంగా ఉన్నాం... ఆర్డీఓ



కొత్తపేట నవంబర్ 21 (ప్రభాత వార్త): ఈ ఖరీఫ్ -2022 సీజన్ లో కొత్తపేట రెవెన్యూ డివిజన్ లో ఉన్న 7 మండలలో ధాన్యం కొనుగోలుకు సంభందించి రైతులకు ప్రభుత్వమే స్వయంగా వాహనాలు, జట్టు కూలీలు, గోనె సంచులు, సమకూర్చి ధాన్యం కొనుగోలు చెయ్యడం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం అని కొత్తపేట ఆర్డీఓ ఎం. ముక్కంటి తెలిపారు.గ్రామములోని ఈ - క్రాప్ బుకింగ్ చేయబడిన రైతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి గ్రామము పరిధి లో గల అర్.బి.కే లో పేరు నమోదు చేయించుకుని వారి భూమి విస్తీర్ణములో పండిన ధాన్యానికి సరిపడా గోనె సంచులను రైతులకు అర్.బి.కే ల నుంచి సరఫరా చేస్తున్నాం.ఒకే ప్రాంతములో అమ్మడానికి సిద్ధంగా ఉన్న ఒక అర్. బి. కే పరిధికి చెందిన రైతుల ధాన్యాన్ని ఒకే వాహనములో ఒకే మిల్లు కు తరలించడానికి చర్యలు తీసుకున్నాం అని ఆర్డీఓ తెలిపారు .కూలీలకు ధాన్యం రవాణాకు సంభందించి అలాగే సంబంధించి అన్ని ఏర్పాట్లు కూడా ప్రభుత్వ పరముగా పూర్తి చేసి ధాన్యాన్ని ప్రభుత్వం వారు అర్ బి.కే వద్ద కొనటానికి సిద్ధంగా ఉన్నారు. రైతు సోదరులు ధాన్యం అమ్మకానికి సిద్ధంగా ఉ న్నవారు వారి సమీపములో గల అర్.బి కే లకు వెళ్ళి పేరు నమోదు చేయించుకున్న మరుక్షణమే అర్.బి.కే లో గల ధాన్యం కొనుగోలుకు నియమించబడిన సిబ్బంది, ఏడి అగ్రికల్చర్ కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ వారి పర్యవేక్షణలో ధాన్యాన్ని నిర్ణీత తేమ కారం అనగా 17% వరకు గల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపి ఏర్పాట్లుచేస్తారు.ఇందుతో ఇప్పటివరకు కొత్తపేట డివిజన్ లో, ' సంబంధించిన వివరములు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు ఆర్డీఓ తెలిపారు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...



ఎటపాక: నవంబర్ 21 (ప్రభాత వార్త): మండల పరిధిలోని రాయన పేట గ్రామ శివారు ప్రాంతం లో జాతీయ రహదారి పై ఉన్న గుంత లో ద్విచక్ర చక్ర వాహనం అదుపు తప్పి పడడం తో ప్రమాదానికి గురైన తోట పల్లి గ్రామానికి చెందిన బామిడి పాటి సుబ్రమణ్యం శర్మ ( 53) తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.దీంతో అతన్ని చికిత్స నిమిత్తం భద్రాచలం లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సుబ్రమణ్యం సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సుబ్రమణ్యం మృతి తో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ఏలేశ్వరం నవంబర్ 21 (ప్రభాతవార్త): మత్స్యకారులు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ప్రత్తిపాడు శాసనసభ్యుడు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ మత్స్య దినోత్సవ సందర్భంగా ఆ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఏలేరు జలాశయంలో 8 లక్షల మేలు జాతి చేప పిల్లలను పర్వత చేతుల మీదుగా సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయనటువంటి అనేక సంక్షేమ పథకాలను మత్స్యకారులకు అందిస్తుందన్నారు. 50 సంవత్సరాలు పూర్తయిన మత్స్యకారులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శిడగంవెంకటేశ్వరరావు,మూదినారాయణస్వామి,జువ్విన వీర్రాజు, ఎండగుండి నాగబాబు, తొండారపు రాంబాబు, వాగు బలరామ్, మత్స్య శాఖ సహాయక సంచాలకులు కె శ్రావణి కుమారి, మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు కే శ్రీ రామకృష్ణ, కే ప్రకాశరావు, ఆర్ నూకరాజు, స్థానిక వెంకటేశ్వర ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు సిద్ధాంతపు రాజా గణేష్, పాండ్రంకి సత్తయ్య, సభ్యులు పొట్లూరు త్రిమూర్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి కలశ పూజ



మామిడికుదురు. నవంబర్21ప్రభాతవార్త : మండలం లోని పెదపట్నంలంక గ్రామంలో అయ్యప్పస్వామి18కలశ ల పూజ ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది.పులపర్తి మూలేశ్వర వెంకట రమణారావు స్వగృహం వద్ద జరిగిన ఈ పూజలు కనుల విందుగా జరిగాయి. స్వాములు శరణుఘోష పాడుతూ, నృత్యాలు చేస్తూ డప్పు వాయిద్యాలు, బాణా సంచా కాల్పుల మధ్య స్థానిక వైనతేయ గోదావరి నదికి చేరుకుని అక్కడ నుంచి కలశలలో గోదావరి జలాలను తీసుకువచ్చి 18కలశల పూజ నిర్వహించారు. అరటి బొందలు పుష్పాలతో సుందరంగా అలంకరించిన మంటపాల్లో స్వామి, అమ్మవార్ల ఫోటోలను ఏర్పాటు చేసి వినాయకునికి, సుబ్రహ్మణ్య స్వామికి,కనకదుర్గ అమ్మకు పూజలు చేశారు. అనంతరం అయ్యప్పస్వామికి సహస్ర నామాలతో అర్చన చేసి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. పెదపట్నం గ్రామానికి చెందిన జయంతి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో మానేపల్లికి చెందిన కామిశెట్టి ప్రకాష్ స్వామి పాడిన అయ్యప్పస్వామి భక్తి గీతాలు భక్తులను అలరింపజేశాయి.

# శివాలయాలకు పోటెత్తిన భక్తులు



రౌతులపూడి, నవంబర్ 21( ప్రభాత వార్త): కార్తీకమాస ఉత్సవంలో భాగంగా సోమవారం మండలంలోని శృంగవరం, మెరకచామవరం మధ్య నందన వనములో స్వయంభుగా వెలసిన శ్రీ ఉమా వర్ధిని నాగ లింగేశ్వర స్వామి ఆలయం, రౌతులపూడిలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తుల పోటెత్తారు. కార్తీక మాసం చివరి సోమవరం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుండి స్వామి అభిషేకాలకు క్యూ కట్టారు. అనంతరం స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు పొందారు. భక్తులకు ఆలయ పండితులు ఆశీర్వచనం చేసి ప్రసాదాలు ఇచ్చారు. నందనవనంలోని శివాలయానికి ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్వ చంద్ర ప్రసాద్ విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆలయ పండితులు నాగేశ్వర్ శర్మ ఆయనకు ఆశీర్వచనం చేసి ప్రసాదం ఇచ్చారు. దినదినాభివృద్ధికి కృషి చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులనుఎమ్మెల్యే అభినందించారు.

# కబడ్డీ విజేత పి నాయకంపల్లి



గండేపల్లి నవంబర్ 21 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం పి నాయకం పల్లి గ్రామంలో కీర్తిశేషులు మలిరెడ్డి పాపారావు, చినబాబుల జ్ఞాపకార్థం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఐదు రోజులపాటు జరుగుతున్న కబడ్డీ పోటీలు ఆదివారం అర్ధ రాత్రి తో ముగిసాయి.పి నాయకంపల్లి సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ తనయుడు వైఎస్ఆర్సిపి యువ నాయకులు మలిరెడ్డి పాపారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు ఐదు రోజులపాటు ఉత్కంఠభరితంగా జరిగాయి. సోమవారం తెల్లవారుజాము వరకు జరిగిన ఈ పోటీలలో పి నాయకంపల్లి, కే నాయకంపల్లి జట్లు ఫైనల్ కీ చేరుకున్నాయి. అర్ధరాత్రి దాటి సోమవారం తెల్లవారుజాము వరకు ఈ ఫైనల్స్ సాగాయి. ఇరుజట్లు మధ్య జరిగిన పోటీలలో పి నాయకంపల్లి జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన జట్లకు బహుమతులు అందజేశారు.

# చేబ్రోలు శివాలయం వద్ద అన్నదానం




గొల్లప్రోలు, నవంబర్ 21(ప్రభాతవార్త) : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అతి భారీఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చేబ్రోలు వాస్తవ్యులు ఓదూరి నాగేశ్వరరావు వరలక్ష్మి దంపతులు మరియు వారి కుమారుల నేను సహాయంతో వైభవంగా నిర్వహించారు.కార్తీక సోమవారం విశిష్ట పర్వదినం కావడంతో ఊరంతా ఈ అన్నదానం కార్యక్రమానికి తరలి వచ్చినట్టు కమిటీ వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ హాజరయ్యారు.

## రైతులను మోసం చేసిన వైసీపీ కి బుద్ధి చెప్పుతారు : మాజీ ఎమ్మెల్యే వర్మ



పిఠాపురం, నవంబర్ 21, ప్రభాతవార్త : పిఠాపురం నియోజకవర్గం లో రైతులను వైసిపి ప్రభుత్వం వర్మ ఆరోపించారు. రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వానికి త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. ఈ మేరకు సోమవారం నాయకులతో, కార్యకర్తలతో పిఠాపురం మండలం విరవాడ గ్రామంలో 3, 4, 5, 6, 7, 14 వార్డుల ప్రజలతో తెలుగుదేశం పార్టీ నాయకులతో లివార్డు సమీక్ష గ్రామ రైతాంగ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వర్మ సమావేశాన్ని ఉ ద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి రైతు కూడా స్వర్ణ ధాన్యం ఆర్ బి కె , ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదన్నారు. రైతులు పండించిన అన్ని రకాల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు. అలాగే ఒక్కొక్క సారి వాతావరణ పరిస్థితులు బాగుండడం లేదని, ధాన్యం ఆరబెట్టుకోవడానికి యంత్రాలను సరఫరా చేయాలన్నారు.అదే విధంగా ఎప్పటికప్పుడు మీడియా ద్వారా తెలియజేశామని, జిల్లా అధికారులు విరవాడ గ్రామ రైతాంగంను విచారణ చేయవచ్చునని తెలిపారు. స్వర్ణ రకం కలిగిన పంటను ఎటువంటి నిభందనలు పెట్టకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ, మిల్లర్స్ ని కొనుగోలు చేయవద్దని ప్రభుత్వమే తెలిపడంతో రైతులుఅన్ని విధాలుగా నష్టపోతున్నారని అన్నారు. పట్టుబడి డబ్బులు కూడా రైతులుకు ఇవ్వలేదని, తక్కువకే ధాన్యం కొనుగోలు చేసుకునే పరిస్టితి ఉందని, ఎం ఎస్ పి రేటు 1500 లకు కొనుగోలు చేయించే భాద్యత జిల్లా అధికారులు తీసుకోవాలన్నారు. అలాగే విరవాడ గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రెండున్నర కోట్లు పెట్టి రోడ్లు అభివృద్ధి చేసామని, 80 లక్షలు రూ.లతో స్కూల్ అభివృద్ధి చేసామని, కాపు కళ్యాణ మండపం ఇచ్చామని అవి పిల్లర్స్ స్థాయిలోనే నిలిచిపోయన్నారు.అదే అభివృద్ధికి కేటాయించిన నిధులు ఎక్కడకి మల్లించారో గడగ గడపకు వస్తున్నా అధికార ఎమ్మెల్యే ఇక్కడ గల ప్రజలకు తెలియజేయాలన్నారు. మూడున్నేరా ఏళ్ళు గడుస్తున్న గుప్పెడు మట్టి అయిన గ్రామంలో వెచ్చించారానని వర్మ ప్రశ్నించారు. అలాగే గ్రామానికి మా హయంలో రోడ్లు నిమిత్తం తెచ్చిన మిగులు నిధులు సుమారుగా 90 లక్షలు ఉన్నాయని, వాటితో తక్షణమే పనులు మొదలు పెట్టి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సకుమళ్ళ గంగాధర్, బర్ల అప్పారావు, కోళ చిన్న, కురాకుల పుల్లయ్య, కోలా రాజు, కందా శేషగిరి, నామా శ్రీను, గోపి రామారావు, కంబాల అప్పారావు, దారా త్రిమూర్తులు, కురాకుల సత్తిబాబు, నామా జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య విద్యార్థుల తో మోహన్ రెడ్డి ముఖా ముఖి




గండేపల్లి నవంబర్ 21 (ప్రభాతవార్త): ఆదిత్య విద్యార్థులతో ఫైర్ సైడ్ చాట్ లో సైంట్ (ఇన్ఫో టెక్) వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డా బి విఆర్ మోహన్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమంలో తమ అనుభవాలను విలువైన సూచనలు సలహాలను అందించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ తన జీవితం లో ఎదుర్కొన్న ఎత్తుపల్లాలను,సవాళ్ళను వాటిని అధిగమించి విజయపథంలో పయనించిన క్రమాన్ని అందిస్తూ సాగిన కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని అందించింది.ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా ఎన్ శేషారెడ్డి, వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్ రెడ్డి,ప్రిన్సిపాల్స్ డాఎం శ్రీనివాస్ రెడ్డి, డా ఆదిరెడ్డి రమేష్, డా డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం,వివిధ విభాగాల డీన్ లు,విభాగాధిపతులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మోహన్ రెడ్డి ని ఆదిత్య యాజమాన్యం తరుపున ఘనంగా సత్కరించారు.

## మూడు నెలలుగా ఉపాధి కూలీలకు సొమ్ములు అందలేదని అర్జీ



రాజవొమ్మంగి, నవంబర్ 21, ప్రభాతవార్త సోమవారం జడ్డంగి చైతన్యనగర్ కు చెందిన ఉపాధి కూలీలకు మూడు నెలలుగా పనిచేసిన సొమ్ములు నేటికీ అందలేదని తెడ్ల రాంబాబు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు రాజవొమ్మంగి ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీవో కె.బాపన్నదొరకు అర్జీ ఇచ్చారు. రెండు పూటలా పనిచేయాలని నిబంధనలతో వ్యవసాయ పనులు కూడా చేసుకుని అవకాశం లేదని అర్జీలో పేర్కొన్నారు. ఈ విషయంపై ఎంపీడీవోని ప్రభాతవార్త వివరణ కోరగా మూడు నెలలకు ఒకసారి ఉపాధి సొమ్ములు వస్తున్నాయని అన్నారు.

**స్మశాన వాటిక - ఇళ్ల స్థలాలు లేవని అర్జీ**

జెడ్డంగి చైతన్యనగర్ కు చెందిన గిరిజనులకు స్మశాన వాటిక స్థలం, , ఇళ్ల స్థలాలు లేవని సోమవారం రాజవొమ్మంగి తహసీల్దార్ వై వి.సుబ్రమణ్యాచారికి తెడ్ల రాంబాబు ఆధ్వర్యంలో చైతన్యనగర్ వాసులు అర్జీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అల్లు సత్యనారాయణ, చైతన్య నగర్ వాసులు గూడెం లక్ష్మి, బచ్చుల బేబి, దబ్బకోట దుర్గాదేవి , వీరకోట నారాయణమ్మ, పాము సత్యవతి, లోతా మల్లిరెడ్డి, మిరియాల రాజేశ్వరి పాల్గొన్నారు

## రెడ్డిపల్లి లో తహసిల్దార్ శ్రీ పల్లవి ధాన్యం కొనుగోలు ప్రారంభం

అమలాపురం రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త : రైతులు తాము పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా అమ్మకం సాగించి మంచి ధరలను పొందవచ్చని అమలాపురం తహసిల్దార్ శ్రీ పల్లవి అన్నారు. రైతులు వద్ద ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి ట్రాక్టర్లలో ఎగుమతి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో బాటు, రెడ్డిపల్లి సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు దిగుమతి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ. ఒ కడలి ధర్మ ప్రసాద్, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ అధికారి వెంకటలక్ష్మి వి.ఆర్. ఒ గంధం దొరబాబు, రేలంగి వీర్రాజు, రేలంగి ఆదియ్య, రేలంగి వెంకన్న, చింతపల్లి జ్యోతి, గుర్రం ధర్మరాజు, కరాటం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..



అంబాజీపేట, నవంబర్ 21, ప్రభాతవార్త : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట ఆర్బీకే -1లో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చిట్టిబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ప్రత్యేక యాప్ను ఉపయోగించి రైతులకు లాభసాటి ధర కల్పించడంతో పాటు, దళారీ వ్యవస్థకు చెక్ పెట్టారన్నారు. రైతులు పండించిన నాణ్యమైన పంటను కొనుగోలు కేంద్రాల వద్దకు శాంపిల్స్ తీసుకువెళ్లాలన్నారు. వారి పేరు, ఆధార్ నమోదు అయిన తరువాత ధాన్యం ఏ మిల్లుకు చేరాలనేది ప్రత్యేక యాప్ ద్వారా రైతులకు క్షణాల్లో సమాచారం వస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిట్టిబాబును సొసైటీ త్రి సభ్య కమిటీ చైర్ పర్సన్ కొర్లపాటి కోటబాబు ఆధ్వర్యంలో జిల్లా మార్కెటింగ్ అధికారిని కె. విశాలాక్షి, తహసిల్దార్ ఎల్. జోసెఫ్, పి.గన్నవరం ఏ డి ఏ ఎస్.జె.వి.రామమోహనరావు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి వై.సత్య భాస్కరరావు, సొసైటీ సీఈవో కుంపట్ల అయ్యప్ప నాయుడులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎంపీటీసీల మండల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, వైసిపి మండల శాఖ ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు, సూదాబత్తుల రాము,చప్పిడి రాజు, మైలా ఆనందరావు, అప్పన శ్రీను, కేతా రాజు, వాకపల్లి శీను, మద్దింశెట్టి పుల్లయ్య నాయుడు, కడలి సుబ్రహ్మణ్యం, కుసుమ శ్రీను, నాగాబత్తుల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మహిళ ల మాటామంతి



అమలాపురం, నవంబరు21,ప్రభాతవార్త : శని డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం 30 వవార్డు లో తెలుగు మహిళా మాటామంతి కార్యక్రమం జరిగింది. టిడ్కో గృహాలు ఇంతకు ముందు అర్హత పొందిన వారిని ఇప్పుడు కొంతమందిని అనర్హులుగా చూపుతున్నారని పలువురు ఆరోపించారు. మంచినీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నామని,శకరెంటు చార్జీలు మోత వల్ల ఫ్యాన్ వేసుకోవడానికి కూడా బయపడుతున్నామని, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారని కాని అమలు కావడం లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.నిరుద్యోగ భృతి ని కోల్పోయామని,రోడ్డు మీద రేషన్ ఇస్తున్నారని ఎక్కడ ఉన్నా వ్యాన్ వచ్చేసరికి రావలసి వస్తోందని మహిళలు మొర పెట్టుకున్నారు.మహిళల సమస్యలు విన్న జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి మాట్లాడుతూ అక్కలు చెల్లెమ్మలు అంటూ మహిళల తలనిమిరి మరీ చెప్పిన జగన్ ఈనాడు మహిళల ను అన్ని రకాలుగా మోసం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల లో మహిళల లందరూ జగన్ మోహన్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్పాలని మహిళా పక్షపాతి అయిన చంద్రబాబుని అధికారం లోకి తీసుకురావాలని ఇదే మన ద్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అధికారి జయవెంకటలక్ష్మి, రాష్ట్ర మహిళా మీడియా కో ఆర్డినేటర్ మాకిరెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ,రాష్ట్ర మహిళా మీడియా కో ఆర్డినేటర్ మద్దుల అనురాజేశ్వరి ,అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు గెల్లా మీనాకుమారి, అమలాపురం రూరల్ మహిళా అధ్యక్షురాలు యనమదల లక్ష్మి,గెద్దాడ సత్యవాణి,అప్పారి సుశీల, రేవు నవీన వార్డు మహిళలుపాల్గొన్నారు.

## గుండె పోటుతో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు షేక్ నబి మృతి



వి. ఆర్. పురం, నవంబర్ 21,ప్రభాతవార్త : మండల కేంద్రం రేఖపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టి సెల్ రాష్ట్ర కార్యాదర్శి షేక్ నబి (32) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య ఫతిమా బేగం, పాషా, ఆశబి అనే ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. మృతుడు నబి తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యాకర్తగా పనిచేసి ఉన్నాడు. నబి మరణ వార్త తెలుసుకున్న జడ్ పి టి సి వాళ్ళ రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, కో. అప్షన్ సభ్యులు రహీం, టిడిపి మండల అద్యక్షులు ఆసంటి శ్రీనివాస్ రావు, టిడిపి ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు, ఎస్ టి సెల్ రాష్ట్ర నాయకులు సవలం రాజు, మాజీ జడ్ పి టి సి ముత్యాల రామారావు, టిడిపి సీనియర్ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, మైనార్టీ నాయకులు సయ్యద్ సర్ఫరాజ్, డాక్టర్ సలీం, ముస్తాఫా, ఆరీఫ్ తదితరులు నబి పార్ధివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించి, బాదిత కుటుంభ సభ్యులను పరామర్శించారు.

## బిక్కవోలు మండల మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గా కృష్ణా రెడ్డి



బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్21.బిక్కవోలు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశం గొల్లల మామిడాడ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ లో జరిగింది. సీనియర్ పాత్రికేయులు కర్రి రామ కృష్ణా రెడ్డి(వార్త)అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో అసోసియేషన్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. విలేకరుల సంక్షేమం కోసం ఏర్పడిన ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో లో వన భోజనాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా 30మంది మీడియా ప్రతినిధులు హాజరయ్యి కృష్ణా రెడ్డి ని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గా నియమించుకొని ఆయన ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎప్పటికప్పుడు నిష్పక్షపాత ధోరణిలో విషయాలు ప్రజలకు చేరవేసి ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో కృష్ణా రెడ్డి తెలిపారు.తనను గౌరవ అధ్యక్షుడు గా ఎన్నుకొన్న సోదర మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాకలెక్టర్ ఆదేశాలతో జాతీయ రహదారి ప్రక్క నున్న చెత్త తొలగింపు



రహదారి ఇరుప్రక్కల వేయకుండా తెలపాలని కార్యదర్శి మల్లేశ్వరరావుని ఎంపీడీఓ ఆదేశించారు..

రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త : రాజవొమ్మంగి గ్రామశివారున కాకరపాడు వైపు వెళ్లే 516 ఈ రహదారి ప్రక్కనే ఉన్న చెత్తను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలతో వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావును ఎంపీడీఓ కె. బాపన్నదొర ఆదేశించారు. చెత్త ఉన్న ప్రాంతాన్ని ఎంపీడీఓ బాపన్నదొర, ఈ. ఓ.పి.ఆర్.డి ఐ. వి.వి.శ్రీనివాసరావు, కార్యదర్శి మల్లేశ్వరరావు సంయుక్తంగా పరిశీలించారు. రాజవొమ్మంగి లో గల కిరాణా కోళ్ళు, మేకల మాంసం విక్రయ దారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి చెత్త, వ్యర్థ పదార్థాలను జాతీయ

## బిక్కవోలు మండల మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు



బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్21.నూతనంగా ఏర్పడిన మీడియా అసోసియేషన్ కార్యవర్గం అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కర్రి రామ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడింది. ఈ రోజు జరిగిన సమావేశంలో సుమారు 30 మంది మీడియా ప్రతినిధులు పాల్గొని ఈ కార్యవర్గం ఎంపిక చేయడం జరిగింది. సరైన యూనియన్ లేక కొన్ని సందర్భాల్లో మీడియా ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని ,యూనియన్ పటిష్టంగా ఉంటే సమస్యల ను అధిగమించవచ్చు అని ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా కార్యవర్గం ఏక గ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. గౌరవ అధ్యక్షుడు గా శ్రీ కర్రి రామ కృష్ణా రెడ్డి అధ్యక్షుడు గా శ్రీ ఎమ్. వి.వి.సత్యనారాయణ రెడ్డి,కార్యదర్శి గా అర్.సురేష్ బాబు,కోశాధికారి గా ఎస్.శ్రీనివాసరావు ఉపాధ్యక్షులుగా పలివెల ప్రసాద్,లోవ రెడ్డి సహ కార్యదర్శిగా రఘు,సురేష్ రెడ్డి,ఉప కోశాధికారి గా జి భద్ర రావు మిగిలిన వారు సభ్యులు గా కార్యవర్గం ఎన్నిక జరిగింది.దీనికి తోడు కమిటీ కి సలహా ల నిమిత్తం శ్రీ ఎమ్. సూర్యారావు,వంశీ,కర్రి రామ కృష్ణా రెడ్డి (సి వి అర్ ) వంటి సీనియర్ పాత్రికేయులతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కమిటీ లో యూనియన్ అధ్యక్షుడు, కార్య దర్శి లు సభ్యులు గా వుంటారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులకు అందరికీ వ్యక్తిగత భీమా ఏర్పాటు చేస్తున్నట్టు అధ్యక్షుడు ఎమ్ వి వి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొండపై చోరి కేసును చేదించి నిందితులను అరెస్టుచేయాలి



కోరుకొండ నవంబర్ 21 (ప్రభాతవార్త) కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన చోరీ కేసును త్వరగతిన ఛేదించి నిందితులను అరెస్టు చేయాలని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూసీసీ కెమెరాల పర్యవేక్షణలో దేవస్థానం అధికారుల లోపం ఉందని స్వామి వారి హుండీలు చోరీకి గురవడం దురదృష్టకరమన్నారు. చోరీకి పాల్పడిన దోషులను త్వరగా గుర్తించాలని పోలీసు శాఖ అధికారులకు ఆదేశించామన్నారు. చోరీ సంఘటన లోతుగా దర్యాప్తు చేయాలని పోలీసు ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సూచించారు.ఈ మేరకు డాగ్స్ స్వడ్ క్లూస్ టీం,రాజమహేంద్రవరం నగరానికి చెందిన పోలీస్ అధికారుల బృందం కోరుకొండకు చేరుకుని కొండపైన దిగువున ఈ బృందాలు క్షుణ్ణంగా పరిశీలించారన్నారు. సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అని పర్యవేక్షించడం లో దేవస్థాన అధికారుల వైఫల్యం ఉందని,అందుకు బాధ్యులైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు కోరుకొండలక్ష్మీనరసింహస్వామి కొండపైన దిగుణ ఏర్పాటు చేయబడిన 16 సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. సాంకేతిక పరమైన సమస్యలు ఏమైనా ఉత్పన్నమైనప్పటికీ త్వరగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చేపట్టవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో ఆయనచర్చించామన్నారు.

## తొలగించిన ఇళ్ల స్తానే నూతన ఇల్లు ఇస్తామన్న హామీ నెరవేర్చాలి..




ప్రత్తిపాడు లో లిబరేషన్ ఆధ్వర్యంలో ధర్నా : ప్రత్తిపాడు నవంబర్ 21 ప్రభాతవార్త: తొలగించి ఎల్లా స్థానంలో నూతన స్థలములు కేటాయించి గృహములు నిర్మిస్తామని ఇచ్చిన హామీని నాయకులు, అధికారులు నెరవేర్చాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇల్లు కోల్పోయిన బాధితులు ధర్నా చేశారు. ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి పక్కన నివాసం ఉంటున్న ప్రజలను సంవత్సరం క్రితం ఖాళీ చేయించారని,మీకు మళ్లీ ఇళ్ళ స్థలాలు ఇస్తామని అని హామీ ఇచ్చారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు అనేకసార్లు అనేకసార్లు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగిన ఇప్పటికీ స్థలాలు ఇవ్వలేదని వారు వాపోయారు. కలెక్టర్ గారు ప్రజా స్పందన లో అనేక సార్లు పిటిషన్ పెట్టిన కింద అధికారులు పట్టించుకోలేదని వారు అన్నారు. మాకు ఇళ్ళ స్థలం లు చూపించకపోయినట్లయితే శాంతియుతంగా మా ఆందోళన ఉధృతం చేస్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మానుకొండ లచ్చ బాబు వీరికి మద్దతు తెలిపి మాట్లాడారు జగన్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇల్లు అని చెప్పి హామీ ఇచ్చరని మరి ఇప్పటి కి ఇల్లు వేసుకున్నటువంటి వీళ్ళకి ప్రత్యామ్నాయం చూపించకుండా తీసేసి వాళ్ళు కు పేదలు తలదాచుకోవడానికి గూడు చూపించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉందని, అందుచేత మీరు చేస్తున్న న్యాయమైన పోరాటానికి అన్ని రకాల మత్తుతు తెలియజేస్తున్నాం అని ఆయన అన్నారు. బాధితులు తరఫున గుర్రం సత్యవేణి. బాపనపల్లి పద్మావతి .ముద్దుల సత్యవతి. గాడా సూర్య సత్యవతి అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం మండల నాయకులు గొల్లపల్లికామరాజు అనసూయ లక్ష్మి. అఖిలబారతగ్రామీణ కార్మిక సంఘం నాయకులు ఇంజరపు అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల లో శివాలయం వద్ద భారీ అన్న సమారాధన



అడ్డతీగల,నవంబరు21, ప్రభాత వార్త: కార్తీక మాసం ను పురస్కరించుకొని మండల కేంద్రంలో గల శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత నాగలింగేశ్వర క్షేత్రం అనిగేరు రోడ్డు శివాలయం నందు సోమవారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం చివర సోమవారం కావడం తో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొనడంతో భక్తుల శివ నామస్మరణ తో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.ఉదయం నుండే ఆలయ ప్రాంగణమంతా చిన్నారుల ఆటపాటలతో సందడి చేశారు. ఈ భారీ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహాయం చేసిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పైడి పుట్ట శివాలయం వద్ద భక్తులు వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## పోలీస్ ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలలని విస్తృత ప్రచారం



వి. ఆర్. పురం, నవంబర్ 21, ప్రభాతవార్త : గ్రామాల్లోని యువతి, యువకులు పోలీస్ ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతు, స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా సోమవారం వారాంతపు సంతలో పోలీసులు కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా పోలీసులు యువతి, యువజులకు వివరాలను వెల్లడించారు. పోలీస్ శాఖలో కానిస్టేబుల పోస్టులు 24,369 ఉన్నాయన్నారు. వీటికి విద్యార్హత 10.వ తరగతి ఉంటే సరిపోతుందన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగానికి జీతం 18 వేల లభిస్తుందన్నారు. అబ్యర్దుల వయస్సు 18 సం నుంచడి 23. 01-01-2023 ఉండాలన్నారు. ఎస్ సి, ఎస్ టి అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఒ బి సి అబ్యర్దులకు వరకు వయకు 3. సం సంవత్సరాల వయసు సడలింపు ఉంటుందన్నారు. అబ్యర్దుల అప్లికేషన్ ఫిజు పోలీసు వారే చెల్లిస్తారని తెలిపారు. అబ్యర్దులకు 1.కంప్యూటర్ బేస్ పరీక్ష 2.మెడికల్ పరీక్ష, 3.సర్టిఫికెట్ వేరిఫికేషన్, 4.శారీరక కొలత పరీక్ష, 5.శారీరక సామర్థయం పరిష లు ఊంటాయన్నారు. దరఖాస్తుల చివరి తేదీ ఈ నెల 30. వరకన్నారు. అబ్యర్దులకు పరీక్ష జనవరి 2023 న పరిక్షలు ఉంటాయన్నారు. దరఖాస్తులు చేసుకునే అబ్యర్దులు స్దానిక పోలీస్ స్టేషన్లో తమ దరఖాస్తులను అందించాలని సూచించారు. పోలీస్ ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకునే అబ్యర్దులు మరిన్ని వివరాల కోసం సెల్ :9490617851 కు సంప్రదిం చాలన్నారు.

**ఉద్యోగాలు, అబ్యర్దుల అర్హతలు ఇలా...........**

పోలీస్ శాఖలో సి ఐ ఎస్ ఎఫ్, బి ఎస్ ఎఫ్, ఏ ఆర్, ఎస్ ఎస్ బి, ఐ టి బి టి మొత్తం వెరసి పోస్టులు 24,369 ఉన్నాయి. పదవ తరగతి ఉత్తీర్ణులై పురుషులు 162.5 సెం మీ, స్త్రీలు 150 సె మీ ఎత్తుండాలి. దరఖాస్తులు చేసుకున్న అబ్యర్దులకు పోలీస్ శాఖవారే అన్ లైన్ రిజిస్ట్రేషన్ చేస్తారు. అబ్యర్దులకు చింతూరు ఐటిడిఎ ద్వారా ఉచిత భోజనం, వసతి సౌకర్యంతో శిక్షణ ఇస్తారు.

## మినర్వా విద్య సంస్థల ఉపాధ్యాయుడు నాగేశ్వరావు కు గురుస్పందన పురస్కారం




ప్రత్తిపాడు నవంబర్ 21 ప్రభాతవార్త: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మినర్వా విద్య సంస్థల ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయుడు పి.నాగేశ్వరరావు కు గురు స్పందన పురస్కారం లభించినట్లు మినర్వా విద్య సంస్థల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి తెలియజేశారు.స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఇటీవల నిర్వహించిన ఉమ్మడి గోదావరి జిల్లాల ఉపాధ్యాయుల సదస్సులో ఫౌండేషన్ చైర్మన్ ఇదా శామ్యూల్ రెడ్డి , రాజమహేంద్రవరం జైళశాఖ సూపరింటెండెంట్ ఎస్ రాజారావు చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు.మినర్వా విద్యాసంస్థల వ్యవస్థాపకులు డివిఎస్ రాజు రమేష్, చైర్మన్ మురళీకృష్ణ , అకడమిక్ డైరెక్టర్ డా. ఆర్ బి చౌదరి , ప్రిన్సిపాల్ లు హరిబాబు , ఆనంద్ జోష్ , మరియు ఉపాధ్యాయులు, విద్యాసంస్థల సిబ్బంది నాగేశ్వరరావు కు అభినందనలు తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం, కొత్తపేట పిటీషన్ నెం. 1/2022, ది. 11-11-2022

**వీలునామా నోటీసు**

(పిటీషన్ నెం.1 ఆఫ్ 2022)

[illegible] ది.25-06-2022 [illegible] తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట మండలం, కొత్తపేట గ్రామ [illegible] సర్వే నెం. 153/1 [illegible] ది.06-04-2015 [illegible] ది.06-04-2015 [illegible] 11-6-2022 [illegible]

[illegible] సబ్ రిజిస్ట్రార్ [illegible] కొత్తపేట

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps